
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం 10-7-2024
పేజీలు :8




## నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

### భట్టి, కోమటి రెడ్డి, తుమ్మలతో కలిసి ఐడిఓసిలో రైతు భరోసా జిల్లాస్థాయి వర్క్ షాప్ నకు హాజరు



**ఖమ్మం ప్రతినిధి, జూలై 9 ప్రజా జ్యోతి:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలో బుధవారం పర్యటించనున్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఉదయం 10:30 గంటలకు రఘు నాథపాలెం మండలం వీ.వెంకటాయపాలెంలోని ఐడిఓసిలో జరిగే రైతు భరోసా జిల్లా స్థాయి వర్క్ షాప్ నకు హాజరవుతారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 3:30 గంటలకు కూసుమంచి మండలం పోచారంలో గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని మంత్రి పొంగులేటి ప్రారంభిస్తారని తెలిపారు. సాయంత్రం 4గంటలకు నాయకన్ గూడెంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. ఆ తర్వాత సాయంత్రం 4:30 గంటలకు ఈశ్వర మాదారంలో హై లెవెల్ బ్రిడ్జి, సాయంత్రం 5:30 గంటలకు తిరుమలాయపాలెం మండలం రాకాసి తండాలో హై లెవెల్ బ్రిడ్జి, చెక్ డ్యాములను మంత్రి పొంగులేటి ప్రారంభిస్తారని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.



## ప్రభుత్వ వైద్యుల పనితీరు మారేదెలా..!

- రూ. కోట్లు వెచ్చిస్తున్నా ప్రజలకు అందని వైద్యం
- అరకొర వైద్యంతో కాలం వెళ్లదీస్తున్న వైద్యులు
- డ్యూటీ సమయాలలో ప్రైవేటు ఆసుపత్రుల్లో విధులు
- పర్యవేక్షణ లోపంతో నిరుపేదలకు తప్పని అవస్థలు
- అత్యవసర కేసులను రిఫర్ చేస్తున్న డ్యూటీ డాక్టర్లు
- సకాలంలో వైద్యం అందక రోగుల నరకయాతన
- లోపభూయిష్టంగా మారిన జిల్లా ఆసుపత్రి పని తీరు

**ఖమ్మం ప్రతినిధి, జూలై 9 ప్రజా జ్యోతి:**

380 పడకల జిల్లా ఆసుపత్రి.. పది మంది ప్రొఫెసర్లు.. 35 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు.. సీనియర్ రెసిడెంట్‌లు 38 మంది, అవసరమైన ల్యాబ్ టెక్నీషియన్లు, ఇతర సిబ్బంది వంద మందికిపైగానే సేవలు అందిస్తారు.. ప్రస్తుతం ఉన్న ప్రొఫెసర్లు, వైద్య నిపుణులు, సిబ్బంది ప్రతి రోజూ పూర్తి స్థాయి వైద్య సేవలు అందిస్తే ఎన్నో వందల మంది రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతాయి. కాని జిల్లా ఆసుపత్రికి వచ్చే రోగులకు మాత్రం అరకొర వైద్యమే దిక్కు. ఇక్కడ పని చేసే ప్రభుత్వ వైద్యుల పని తీరులో మార్పు రాక రోగులు నరకయాతన పడుతున్నారు. జిల్లా మెడికల్ కళాశాల అనుబంధ జిల్లా ఆసుపత్రి నిర్వహణ కోసం ప్రభుత్వం ప్రతి ఏటా కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా ప్రజలకు మెరుగైన వైద్యం అందని దుస్థితి నెలకొంది.

### మందేయ్ చిందేయ్..
## ఏటా పెరుగుతున్న మద్యం ప్రియులు



**ఖమ్మం ప్రతినిధి, జూలై 9 ప్రజా జ్యోతి:** 'ఆరోగ్యమే మహాభాగ్యం' అని ఏనాటి నుంచో పెద్దలు చెప్పే చక్కని మాట. ఇలాంటి మాటలు ఇప్పుడు నీతులకే పరిమితమయ్యాయి. 'పాలు తాగండి– ఆరోగ్యంగా ఉండండి' అని వైద్యారోగ్యశాఖ, వైద్యులు సైతం చెప్పే మంచిమాటలను పక్కన పెడుతున్న జనం.. మద్యం ఆరోగ్యానికి హానికరమని తెలిసి కూడా దానికే ప్రాధాన్యత ఇస్తున్నట్లు లెక్కలు చెప్తున్నాయి. మద్యం తాగుతున్న సీసాల లెక్కలు చూస్తే విస్తుపోయే నిజాలు బయటపడుతున్నాయి. నిజమేనా అంటే ఎవరైనా నిజమే అంటారు ఎందుకంటే ఈ సమాజంలో మందుకు ఇచ్చే ప్రాధాన్యత పాలకు ఇవ్వరని 'జగమెరిగిన సత్యమే' కానీ లెక్కలు చూస్తే మరింత ఆశ్చర్యమనిపిస్తున్నది.



## సాగు చేసే రైతులకే 'రైతుభరోసా'

### గ్రీన్‌ఫీల్డ్ హైవే వద్ద ఎగ్జిట్ పాయింట్ మంజూరు వేంసూరు పర్యటనలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

వేంసూరు, జూలై : సాగు చేసే రైతులకే రైతుభరోసా అందించే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. దీనికోసం ఇప్పటికే సహకార సంఘాల్లో, రైతువేదికల్లో రైతుల అభిప్రాయం సేకరించినట్లు చెప్పారు. త్వరలో మంత్రులతో జిల్లాస్థాయిలో అభిప్రాయ సేకరణ చేసి తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. వేంసూరులో స్థానిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్‌బంక్‌ను సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయితో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రీన్‌ఫీల్డ్‌హైవేను, స్థానికంగా దాని ఎగ్జిట్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. రైతులు సాగు చేసే పంటలపై ప్రకృతి విపత్తుల వల్ల నష్టం వాటిల్లితే రైతు నష్టపోకుండా ఉండేలా పంటల బీమా వర్తింపజేసేందుకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లించనుందని అన్నారు. రైతుబీమాను సైతం కొనసాగించే యోచనలో ప్రభుత్వం ఉందని, రైతుబీమాకు రూ.2 వేల కోట్ల ప్రీమియాన్ని చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. తనను భుజాలపై ఎత్తుకొని రాజకీయ అక్షరాభ్యాసం నేర్పిన సత్తుపల్లి నియోజకవర్గానికి గోదావరి జలాలను తీసుకురావడమే తన ఏకైక లక్ష్యమని అన్నారు. మరో నెలలో వైరా రిజర్వాయర్‌కు, లంకపల్లి రిజర్వాయర్‌కు గోదావరి జలాలను తీసుకొస్తామన్నారు.

# ఆర్థిక ఇబ్బందుల్లో పంచాయతి కార్యదర్శులు

**తిరుమలాయపాలెం, జులై 9, ప్రజా జ్యోతి :** ప్రత్యేక పాలనలో గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు నలిగిపోతున్నారు. జనవరిలో సర్పంచుల పదవీకాలం పూర్తి అవ్వడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులతో పాలన నిర్వహిస్తుంది. పంచాయతీ కార్యదర్శుల రోజు వారి పనులు ఒకవైపు పంచాయతీ నిర్వహణ మరొకవైపు వారిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. సంవత్సనర కాలంగా ప్రభుత్వ నిధులు లేక గ్రామపంచాయతీల్లో అభివృద్ధి కుంట్టుబడింది. ప్రత్యేక అధికారులు వారి కార్యాలయాలలోనే ఉంటూ సంతకాలకే పరిమితమయ్యారు. ప్రత్యేక అధికారులకు తమ రోజు వారి బాధ్యతలతో పాటు అదనంగా పంచాయతీ నిర్వహణ బాధ్యతలు అప్పగించడంతో వారు అటువైపు చూసే సమయం లేకుండా పోయింది. దీంతో పంచాయతీ కార్య దర్శులపై అధిక భారం పడుతుండడంతో వారు సతమత మవుతున్నారు. గ్రామపంచాయతీలలో సర్పంచులు లేకపోవడం చేత నిర్వాహణ భారం పంచాయతీ కార్య దర్శిలపై పడుతుండడంతో గ్రామపంచాయతీ సాధారణ పరిపాలనలో శానిటేషన్, వీధిలైట్లు, తాగునీటి సరఫరా తోపాటు అడ్మినిస్ట్రేషన్ స్థాయిలో జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు ఆన్‌లైన్ సర్టిఫికెట్లు, హౌస్ పర్మిషన్, పల్లె ప్రగతి నందు ఏర్పాటు చేసిన ఆస్తుల పరిరక్షణ, వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం, శ్మశాన వాటిక, నర్సరీ, మిషన్ భగీరథ, ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులు, డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనానికి సంబంధించిన ఫొటోలు ఉదయం సాయంత్రంలో ప్రతిరోజూ యాప్‌లో అప్‌లోడ్ చేయడం వంటి పనులతో క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు. దీనికి తోడు ప్రత్యేక పాలనలో అధిక భారం పడింది. కార్యాలయాలకే పరిమితమై భారం మొత్తం పంచాయతీ కార్యదర్శులపై వదిలేశారు. అంతేకాకుండా శాసనసభ పార్లమెంట్ ఎన్నికలు ప్రభావం గ్రామాభివృద్ధి పై పడింది. ఇప్పటికైనా వెంటనే గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి అని తెలిపారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి....

**సిఐటియు ఖమ్మం జిల్లా నాయకులు: పి.రమ్య**

**పెనుబల్లి, జులై 09 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండలం కేంద్రంలోని స్థానిక చలమాల సూర్యనారాయణ భవనం నుండి మంగళవారం సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు, సిఐటియు ఖమ్మం జిల్లా నాయకులు పి.రమ్య ల ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం, ఎంఈఓ కార్యాలయం, వరకు మధ్యాహ్న భోజన కార్మికులు ప్రదర్శన చేసి ధర్నా నిర్వహించే ఎమ్మార్వో ప్రతాప్ కు, ఎంఈఓ వెంకటేశ్వరరావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు ఖమ్మం జిల్లా నాయకులు పి. రమ్య మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగులో ఉన్న వేతనాలను తక్షణమే రిలీజ్ చేయాలని, కోడిగుడ్డుగుడికి బడ్జెట్ ఎక్కువ కేటాయించాలని, తక్షణమేబిల్లులను ఇవ్వాల్సిన బాధ్యత అధికారులకు ఉందని ఆమె అన్నారు. సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విట్టాల్రావు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 10,000 రూపాయలు ఇవ్వాలని, గత ప్రభుత్వం ప్రకటించిన గౌరవ వేతనం 2000 ను కూడా నేటి వరకు పెండింగ్లో ఉంచడం చాలా దురదృష్టకరమని, తక్షణమే పెంచిన వేతనాన్ని ఇస్తూ, రిలీజ్ చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జాజిరి శ్రీనివాసరావు, గాయం తిరుపతిరావు, సిఐటియు ఖమ్మం జిల్లా కమిటీ సభ్యురాలు ఎం.నాగమణి, పెనుబల్లి మండలం మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ నాయకులు టీ.ధనలక్ష్మి, గరిడేపల్లి లక్ష్మి, చావల. నీలమ్మ, రాణి, గరిడేపల్లి సుగుణ, నాగరత్నం, ఇమెయిల్, నాగేశ్వరావు, రాధ, దుర్గమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి

**కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ చంద్ర**

**కూసుమంచి జులై 9 ప్రజా జ్యోతి :** మొక్కలు నాటడం అనేది ప్రతి ఒక్కరు జీవితంలో అలవాటు మారాలని కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ చంద్ర పిలుపునిచ్చారు మంగళవారం కూసుమంచి మండలంలోని కూసుమంచి రైతు వేదిక ఆవరణలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయచంద్ర, మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటిని పరిరక్షించే బాధ్యత తీసుకోవాలని కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయచంద్ర అన్నారు. భవిష్యత్తు తరాలకు కాలుష్యం రహిత వాతావరణం కల్పించడానికి మొక్కలు పెంచడం మనందరి బాధ్యతని మానవాళి మనగడకు జీవనాడి



నేటి వాతావరణంలో మార్పులకు వాహనాలతో వచ్చే పొల్యూషన్కు చెట్లే జీవనాధారం అని ఆయన అన్నారు. అలాగే ఏఈఓ లందరూ వనమహోత్సవం కార్యక్రమంలో ఇచ్చిన టార్గెట్ ను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు రామడుగు వాణి, అరుణకుమారి, సీతారాం రెడ్డి, నాగేశ్వరరావు, నాలుగు మండలాల ఏ ఈ ఓ లు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణా తరగతులు






**కూసుమంచి జూలై09 ప్రజా జ్యోతి:** మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక, వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వము న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ మత్స్య కారులకు మంజూరు అయిన 5 ప్రోగ్రామ్ లలో 4 వది “రీ సర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టమ్స్- అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అను అంశంపై 3 రోజుల నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం మొదటి రోజు శిక్షణ కార్యక్రమంలో ప్రత్యేక అతిధిగా విచ్చేసిన డాక్టర్ జి గణేష్ మత్సశాస్త్రవేత్త కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు మాట్లాడుతూ మత్స్య పరిశోధన స్థానం వారు కల్పిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని తెలంగాణ షెడ్యూల్డ్ కులాల రైతులందరూ సద్వినియోగపరుచుకుని భవిష్యత్తులో మన తెలంగాణ రాష్ట్రాన్ని ఆక్వా హబ్ కేంద్రంగా తీర్చిదిద్దడంలో సహకరించగలరని తెలిపారు. డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ గారు మాట్లాడుతూ రీ సర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టమ్- అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అను అంశంపై జరుగుతున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని మన తెలంగాణ మత్స్యకారులందరూ సద్వినియోగపరుచుకోగలరని కోరారు. శ్రీ బి. రవీందర్ మత్స్య శాస్త్రవేత్త, పాలేరు మాట్లా డుతూ “రీసెర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టమ్యొక భవిష్యత్తు ప్రాము ఖ్యత, లాభ నష్టాలు మేలైన యాజమాన్య పద్ధతుల గురించి క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా ఈ మూడు రోజుల కార్యక్రమాన్ని తెలంగాణ మత్స్య రైతులు అవగాహన పరుచుకుని తమ చేపల పెంపకంలో మంచి విజయాలు సాధించాలని కోరారు. అదేవిధంగా డాక్టర్ జి. గణేష్ మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మరియు భారతదేశంలో చేపల ఉత్పత్తి యొక్క ప్రస్తుత స్థితిగతుల గురించి రీసర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టమ్స్ యొక్క ప్రజెంట్ స్టేటస్ ను గురించి షెడ్యూల్డ్ కులాల మత్స రైతులకు సంక్షిప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సూర్యపేట జిల్లా నుండి మత్స్యకారులు 25 మంది పాల్గొన్నారు.

# నేడు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటన విజయవంతం చేయండి

**కాంగ్రెస్ పార్టీ మండలం నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి**

**కూసుమంచి జులై 9 ప్రజాజ్యోతి :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవరంలో బుధవారం పర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 10:30 గంటలకు కలెక్టరేట్ లో రైతు భరోసాపై జిల్లా స్థాయి వర్క్ షాప్ నకు హాజరవుతారని, మధ్యాహ్నం 3:30 గంటలకు పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం పోచారం, సాయంత్రం 4గంటలకు నాయకన్ గూడెంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. ఆ తర్వాత సాయంత్రం 4:30 గంటలకు ఈశ్వర మాదారంలో హై లెవెల్ బ్రిడ్జి, సాయంత్రం 5:30 గంటలకు తిరుమలాయపాలెం మండలం రాకాసి తండాలో హై లెవెల్ బ్రిడ్జి, చెక్ డ్యాములను మంత్రి పొంగులేటి ప్రారంభిస్తారని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



## ఆర్టీసీ రిటర్న్ టికెట్ బుకింగ్ పై 10% రాయితీ... డి యం. రాజ్యలక్ష్మి



**సత్తుపల్లి జులై09 ప్రజా జ్యోతి ఆర్సి :** సత్తుపల్లి ఆర్టీసీలో రిటర్న్ టికెట్ బుకింగ్ పై 10% రాయితీ ఇస్తున్నట్లు డిపో మేనేజర్ యు. రాజలక్ష్మి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దూరం ప్రయాణాలు చేసేవారు రిజర్వేషన్లు 10% రాయితీ ఇస్తున్నామని ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అదేవిధంగా సత్తుపల్లి నుంచి విజయవాడ రూట్ లో ప్రయాణించే మహిళలు తమ టిక్కెట్ వెనక వివరాలు పేరు, ఫోన్ నెంబర్ రాసి లక్కీ డిప్ బాక్స్ లో వేసినట్లు అయితే,ప్రతి 15 రోజులకు ఒకసారి లక్కీ డ్రా తీసి ముగ్గురికి బహుమతులు మహిళలకు అందజేస్తామని తెలిపారు. ఆర్టీసీల ప్రయాణించడం సురక్షితం శుభప్రదమని ఆర్టీసీలోనే ప్రయాణికులందరూ ప్రయాణించాలని ఆమె కోరారు.

## ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలిపిన ముప్వా అనుచరులు.



**సత్తుపల్లి జులై 09 ప్రజా జ్యోతి ఆర్. సి:** అశ్వరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారే ఆదినారాయణ జన్మదిన సందర్భంగా సత్తుపల్లి పట్టణంలోని ముప్వా అనుచరులు మంగళవారం క్యాంప్ కార్యాలయానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేసి ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దొడ్డ రాజేంద్రప్రసాద్ (అమ్ములు) కిషోర్, నాగరాజు, కొత్తూరు కోటేశ్వరరావు, దిలీప్, సతీష్, సాయి తదితరులు వున్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేపడితే చర్యలు తప్పవు

### ఇంచార్జ్ తాసిల్దార్ తిరుమల కరుణాకర్ రెడ్డి హెచ్చరిక

**ముదిగొండ జూలై 09(ప్రజా జ్యోతి) :** మండలపరిధిలో పెద్దమండవ మున్నేరు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను ఇన్చార్జ్ తాసిల్దార్ తిరుమల కరుణాకర్ రెడ్డి మంగళవారం పట్టుకొని రోడ్డు పక్కన ఇసుక డంపింగ్ చేయించారు.ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.



# వర్షాకాలం అయిపోయిన తర్వాత "రైతు బంధు" ఇస్తారా

### భారతీయ జనతా పార్టీ పెనుబల్లి మండల అధ్యక్షులు: బొర్రా నరసింహారావు



**పెనుబల్లి, జులై09 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ పెనుబల్లి మండల అధ్యక్షులు బొర్రా నరసింహారావు అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొర్రా నరసింహారావు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిపాలన గత ప్రభుత్వం కంటే నీచంగా పరిపాలిస్తుందని అన్నారు. మే నెలలో ఇవ్వాల్సినటువంటి రైతు బంధు పథకాన్ని మంగళం పాడిన కాంగ్రెస్ ప్రభుత్వం అని హెద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో మే నెల చివరి లోపు రైతు బంధు ఇచ్చేది. ఆ డబ్బులతో రైతులు పురుగు మందులు, ఎరువులు, విత్తనాలు కొనుక్కొని సకాలంలో పంటలు వేసే వారు. అలాంటి పథకానికి గండి కొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం. మేము ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకొంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రావడానికి ముందు బంగారం పెట్టి రుణాలు తీసుకున్న రైతులకు 2లక్షల రుణమాఫీ చేస్తాము అని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు మాట మార్చి పట్టా దారు పాస్ బుక్ ల ద్వారా రుణం తీసుకున్న రైతులకే రుణ మాఫీ చేస్తామని తెలిపారు. తక్షణమే రైతు బంధు పథకాన్ని విడుదల చేసి, బంగారం ద్వార రుణం తీసుకున్న రైతులకు కూడా రుణ మాఫీ చేయాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బొర్రా నరసింహారావు పెనుబల్లి మండల భారతీయ జనతా పార్టీ శాఖ తరుపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదికార ప్రతినిధి పడిగల మదు సూదన రావు, ఎస్సి మోర్చ మండల అధ్యక్షులు పేర్ల మహేష్, గాయం నాగరాజు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ ద్వారక సాయి శాంతి మందిర్ 17వ వార్షికోత్సవం





**సత్తుపల్లి, జూలై 09:( ప్రజా జ్యోతి):** సత్తుపల్లి పట్టణ పరిధిలోని ద్వారకాపూరి కాలనీ రోడ్ నెంబర్ 01- శ్రీ శ్రీ శ్రీ ద్వారకా సాయి శాంతి మందిర్ 17 వ వార్షికోత్సవం సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి గుడిలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ భక్తుల అందరితో కలిసి భగవంతుడు సాయిస్మరణ చేయడం చాలా ఆనందంగా ఉందని, పంటల కాలం సమీపిస్తున్న తరుణంలో రైతులందరికీ దేవుని ఆశీస్సులు అందించి పంటలు సమృద్ధిగా పండేలా దీవించాలని ఆశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆలయ ప్రధాన అర్చకులు, కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి పులగుచ్ఛం అందించారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు....

# ఘనంగా సీతక్క జన్మ దిన వేడుకలు



**కారేపల్లి జులై 9 ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గేట్ రేలకాయలపల్లిలో మంగళవారం ఆదివాసి యువసేన ఆధ్వర్యంలోఆదివాసి ఆడబిడ్డ , స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి మంత్రి సీతక్క (ధనసరి అనసూయ) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్స్ పంచారు. ఈ సందర్భంగా ఆదివాసి నాయకులు మాట్లాడుతూ సీతక్క ఎమ్మెల్యే కాకముందు కూడా ఆదివాసీల కోసం ఎన్నో సేవలు చేశారని అన్నారు. కరోనా కష్టకాలంలో సైతం కరోనాను , మండుటెండలను సైతం లెక్కచేయకుండా గ్రామాలన్ని తిరుగుతూ ప్రజలకు నిత్యావసర సరుకులు అందజేశారని కొనియాడారు. పదవిలో ఉన్నా, లేకపోయినా ప్రజాసేవే ఆమె మార్గమని, పేదల పాలిటి పెన్నిధి, నిరుపేదల ఆశాజ్యోతి సీతక్క అని, నేటి యువతరానికి ఆదర్శమూర్తి అని కొనియాడారు .ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఈసాల సందీప్, జవాజి అనంత కుమార్ ,మాజీ వార్డ్ మెంబర్ పూనెం సురేష్, శ్రీను , శంకర్ ,పొడుగు అంజయ్య ,పూనెం వెంకటేశ్వర్లు, తెల్లం అంజయ్య, శివకృష్ణ, భాస్కర్, ఈసాల రవితేజ, చింత నవీన్ ,పూసం ప్రవీణ్ , శంకర్, ప్రభాకర్, బాలకృష్ణ, బాబురావు, పొడుగు అనిల్, గ్రామ పెద్దలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

**కారేపల్లి జూలై9 ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం లో మైనారిటీల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ మండల మైనారిటీ నాయకులు మంగళవారం వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కు వినతిపత్రం అందజేశారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో సింగరేణి మండలంలోని మైనారిటీలు ఎదుర్కొంటున్న సమస్యలను రాందాస్ నాయక్ కు వివరించారు. మండలంలోని మైనారిటీలకు సంబంధించిన మస్జిద్, ఖబర్షన్, షాదిఖానా, ఈద్గా అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ సమస్యల పైన ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నిధుల మంజూరుకు హామీ ఇచ్చినట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, సింగరేణి




మండల కో ఆప్షన్ సభ్యులు ఎండీ హనీఫ్, షాదిఖానా ఛైర్మెన్ షేక్ షఫీ, జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మజీద్ పాషా (షేరు), మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేదరి వీరప్రతప్(టోనీ), షేక్ షంశుద్దీన్, ఎండి యాకూబ్ అలీ, షేక్ తౌహీద్, మేదరి రాజా తదితరులు పాల్గొన్నారు.



## బిటి రోడ్డు మంజూరి చేయించండి

**కారేపల్లి జులై 9 ప్రజా జ్యోతి:** సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ సింగరేణి మండల నాయకులు వైరా లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ను మంగళవారం కలిసి మండలంలోని భాగ్యనగర్ నుండి పోలంపల్లి సోలార్ ప్లాంట్ వరకు బిటి రొడ్డును మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి మట్టి రోడ్డు గుంటలు గుంటలు గా ఏర్పడి, ఆ రోడ్డుపై నడవలేక పాదచారులు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురివుతున్నారని ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ సమస్య త్వరలోనే పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా డివిజన్ నాయకుడు గుగులోత్ తేజ నాయక్, తాటి పాపారావు,ధరావత్ సక్రు నాయక్, గుగులోతు రాము, పాయం వెంకటేశ్వర్లు, హరికిషన్, తదితరులు పాల్గొన్నారు.

## యువ డాక్టర్ దిలీప్ మృతి బాధాకరం

**దిలీప్ కు సిపిఐ నేతల నివాళి**

**ఖమ్మం టౌన్, జూలై 9 ప్రజా జ్యోతి:** అనారోగ్యంతో యువ డాక్టర్ దిలీప్ మృతి చెందడం బాధాకరమని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ఖమ్మం నగరానికి చెందిన విశ్రాంత సింగరేణి ఉద్యోగి నాగారపు అంజయ్య కుమారుడు డాక్టర్ నాగారపు దిలీప్ హైదరాబాద్ లో వైద్యునిగా పనిచేస్తున్నాడు. వారం రోజుల క్రితం అనారోగ్యానికి గురై మంగళవారం మృతి చెందాడు. మరణ వార్త తెలుసుకున్న సిపిఐ నాయకులు వారి స్వగృహంలో ఉంచిన దిలీప్ భౌతికాయాన్ని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ లు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాగారపు అంజయ్య, కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భాగం మాట్లాడుతూ ఏడాది క్రితం దిలీప్ ఆదర్శ వివాహం చేసుకున్నాడని అందరం ఎంతగానో సంతోషించామన్నారు. కానీ ఆకస్మాత్తుగా దిలీప్ మరణించడం



అత్యంత బాధాకరమన్నారు. యువ వైద్యునిగా ప్రజా సేవ చేయాల్సిన దిలీప్ మరణం వారి కుటుంబానికే గాక యావత్ సమాజానికి కూడా నష్టమేనన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, మేకల శ్రీనివాసరావు, రావి శివరామకృష్ణ, రిటైర్డ్ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు మిరియాల రంగయ్య, ఏఐటియుసి నాయకులు వెంకటేశ్వరరావు, నర్సయ్య, కోటేశ్వరరావు ఉన్నారు.

## నాకు ఆదర్శం ఎంఎల్ఏ,మధుబాబు స్ఫూర్తి

**పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిన వర్షిత్ సాయి మహంత్.**

**సత్తుపల్లి జులై09 ప్రజా జ్యోతి ఆర్‌సి:** గంగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కోలగట్ల చెన్నారావు తనయుడు వర్షిత్ సాయి మహంత్ తన 15 పుట్టినరోజు సందర్భంగా మంగళవారం మొక్కను నాటినాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, గంగారం గ్రామానికి చెందిన దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) నాకు ఆదర్శం అని ప్రతి సంవత్సరం ఇలా మొక్కను నాటి పెంచి పెద్ద చేస్తానని అన్నాడు. ఇటీవల వన మహొూత్సవం కార్యక్రమము చూసి ఇలా నిర్ణయం తీసుకున్నాను అని, నేను ఒక్కడినే కాకుండా నా స్నేహితుల శుభకార్యాలకు కూడా కచ్చితంగా మొక్కలు నాటించి వాటిని సంరక్షించేలా చూస్తానని తెలిపాడు .



## శీతల పండుగ ఒకేరోజు జరుపుకోవడం సంతోషం..

**ఎల్ హెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు దశరథ్ నాయక్..**

**తల్లాడ, జులై 9 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండల కేంద్రంలోని మండల అధ్యక్షుడు రవి నాయక్ ఆధ్వర్యంలో మల్సూర్ తండా గ్రామంలో సీత్ల పండుగ లంబాడీల సాంప్రదాయ ప్రకారం ఈ పండుగను మంగళవారం రంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు దశరథ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బంజారా సోదరులు ఒకేరోజు ఈ పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ పండుగ జరుపుకున్నట్టు అన్ని పండుగలు అదేవిధంగా జరుపుకోవాలని వారు బంజారా సోదరులను కోరారు. శీతల పండుగ సందర్భంగా వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగా పండాలని, రాష్ట్రములో ఉన్న ప్రజలు సస్యశ్యామలంగా ఉండాలని తండాలో ఉన్న నాయక్ కార్బారి ఆ సాతిభవానిలను వారు పూజించారు. ఈ కార్యక్రమంలోఎంపీటీసీ మోహన్ నాయక్, మాజీ సర్పంచ్ లింగా నాయక్, మాన్సింగ్ నాయక్, బిక్కు నాయక్ యేసు నాయక్, జోగానాయక్, చమ్మన్ నాయక్, వాలియా నాయక్, సక్రియ నాయక్, మీరు నాయక్, సైదా నాయక్, బాలు నాయక్ ,హుసేని బాయి. బద్రి భాయి. సైది బాయి, పద్మాబాయి, దివిలి బాయి, తిరుపాబాయి. అమర్ సింగ్ నాయక్. తండావాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వర్షాకాలం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**కారేపల్లి జులై 9 ప్రజా జ్యోతి:** ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శి దేవి, ఏఎన్ఎం నాగమణి అన్నారు.సింగరేణి మండలం మాణిక్యారం గ్రామపంచాయతీ పరిధిలో గల గుడి తండాలో మంగళవారం డ్రై డే ను నిర్వహించారు. లార్వాను నిర్మూలించేందుకు యాంటీ లార్వా మందు (మలాథియాన్) ను సైడ్ కాలువలలో, మురికిగుంటలలో గ్రామపంచాయతీ సిబ్బంది స్ప్రే చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, ఇంటి పరిసరాలలో, పాత టైర్లలో, తాగి పారేసిన కొబ్బరి బోండాలలో నీరు నిలవ లేకుండా చూసుకోవాలన్నారు. కాచి ,వడబోసిన నీటిని తాగాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధుల బారి నుండి తప్పించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది బాణోత్ కిరణ్, భూక్యా మధు, పోతర్ల మోహన్ రావు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు స్టేజ్ 2 పనులను వేగవంతం చేయాలి

**భూ సేకరణ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలి**

**ప్రాజెక్టు పురోగతిపై కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో సమీక్ష**



**ఖమ్మం టౌన్, జూలై 9 ప్రజా జ్యోతి:** సీతారామ ప్రాజెక్టు స్టేజ్ 2 పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సీతారామ ప్రాజెక్టు, ఎన్ఎస్పీ లింక్ కెనాల్ కు ఎంజాయ్ మెంట్ సర్వే పూర్తయి, ఎక్జిక్యూటివ్ పనులు ప్రగతిలో ఉన్నాయన్నారు. ప్రాజెక్టు పూర్తికి మిగిలిన భూ సేకరణ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇంకనూ భూసేకరణ చేయాల్సిన రైతులతో సంధి చర్చలు జరపాలన్నారు. కాల్వ ఏర్పాటుతో రైతుల భూముల విలువ పెరుగుతుందని అవగాహన కల్పించాలన్నారు. 75 శాతం కంటే ఎక్కువ భూమిని కోల్పోతున్న రైతులు, సాగుకు మిగులు భూమి అక్కరకు రాకపోతే, అట్టి భూమిని సేకరణ చేయాలన్నారు. భూసేకరణ లో భూములతో పాటు, నిర్మాణాలు, పైప్ లైన్ లు, షెడ్లు, చెట్లు తదితర అన్నిటి విలువ చూపాలన్నారు. భూములు ఇచ్చిన రైతులకు గిరి వికాసం తదితర ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యత నివ్వనున్నట్లు ఆయన అన్నారు. కాల్వ నిర్మాణంలో వున్న గ్యాస్ పైప్ లైన్ దగ్గర కాల్వ ఏర్పాటుకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సంబంధిత గ్యాస్ కంపెనీ ఇంజనీర్ల సహకారం తీసుకొని, బాక్స్ టన్నెల్ నిర్మాణం చేయాలన్నారు. పనుల్లో వేగం పెంచి, నిర్ణీత సమయంలోగా ప్రాజెక్టు పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఇర్రిగేషన్ ఇఇ అర్జున్, జిల్లా ఉద్యానవన అధికారి వెంకట రమణ, కలెక్టరేట్ భూసేకరణ సూపరింటె ండెంట్ మీనన్, ఏన్కూరు తహశీల్దార్ శేషగిరిరావు, ఉద్యానవన అధికారి వేణు, అధికారులు, పాల్గొన్నారు.

## ఘనంగా శీతల భవాని పండుగ మహోత్సవం

**ఖమ్మం, జూలై 9 ప్రజా జ్యోతి:** జిల్లాలోని మండలాలలో ఘనంగా శీతల భవాని పండుగ మహోత్సవంలో పాల్గొన్న వారందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలను టీజీబీఎస్ప అధ్యక్షులు భూక్య శోభన్నాయి తెలిపారు. గోరు బంజారా సమాజం ప్రతి తండాల్లో శీతల పండుగను అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారని ఇలా జరుపుకోవడం తెలంగాణ గోరు బంజారా ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు తనకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ పండుగలో తండా నాయక్ కార్భారీ డా.హసాబి, నసాబిలతో కలిసి ఆడ దాస్ వింతిని సమర్పించి మనం ఒక్కరే కాదు ప్రపంచంలోనే అందరూ బాగుండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గోర్ బంజారా ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ భూక్యా శోభన్ నాయక్, ప్రధాన కార్యదర్శి బి లచ్చు నాయక్ , ఉపాధ్యక్షులు బి కోటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు భూక్య దేవలాల్ నాయక్, దేవేందర్ నాయక్, నూదర్ సింగ్రామ పెద్దలు భూక్య బాపుచంద్, భూక్య రూపాసింగ్, భూక్య మోతిసింగ్ శంకర్, నూధర్, దోరా సింగ్ , నరేష్, దేవేందర్ మహేష్, నాగేశ్వర్ రావు, రాధాకృష్ణ, జితేందర్ బాలు ద్వాలి, బుచ్చమ్మ, కాంతమ్మ, రాజ్యాలక్మి, రాజేశ్వరి కౌసల్యా, గమ్మ, హిమబిందు, సుజాత, అరుణ, రామ, నిర్మల, దేవి, జనమ్మ, వినీష్, రేణుక, తులసి, రత్నాలి తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం 81 జీవోను వెంటనే అమలు చేయాలి

**• 61 ఏండ్లు పైబడిన వీఆర్ఏల వారసులకు న్యాయం చేయాలి • కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలి**

**ఖమ్మం టౌన్, జూలై 9 ప్రజా జ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఎలకు ఇచ్చిన మాట ప్రకారం జీవో 81ని వెంటనే అమలు చేయాలని ఖమ్మం జిల్లా వీఆర్ఎల సంఘం జిల్లా నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వీఆర్ఎలు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు వినతిపత్రాన్ని అందజేసి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా వీఆర్ఏ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ వీఆర్ఏలను జీవోలో రెండు రకాల అంశాలుగా పొందుపరిచారని రాష్ట్ర వ్యాప్తంగా వున్న వీఆర్ఏలు 20555 మందిని రెండు అంశాలుగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. 61సం రాలు లోపు వీఆర్ ఏలు, 61సంరాలు నిండిన వీఆర్ఎలుగా గుర్తించిందని 61సం రాలు లోపు వున్న 1658 మందిని రెగ్యులర్ చేసిందని ఇంకా మిగిలిన 3797 మంది వీఆర్ఎల వారసులకు కారుణ్య నియామకాలు ఉత్తర్వులు ఇవ్వాలేదన్నారు. ఇదే సమస్యలపై మంత్రులు అధికారుల చుట్టూ తిరుగుతున్న పట్టించుకోకపోవడంతో మానసిక ఆందోళనకు గురవుతున్నామని గత ప్రభుత్వం విఆర్ఎలను రెగ్యులర్ చేస్తూ కారుణ్య నియామకలకు అనుమతి ఇస్తూ జీవో 81, 85 జీవో జారీ చేసిందని జీవో ప్రకారం 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ వారసులకు కారుణ్య నియామకాలు చెప్పట్టేందుకు అవకాశం లభించిందని 81 జీవో అనుసరిస్తూ రాష్ట్ర



వ్యాప్తంగా 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఎల వారసుల వివరాలు సిసిఎల్ ఏ ఆదేశాల మేరకు తాహసీల్దార్ కార్యాలయాల నుండి కలెక్టరేట్లు డేటా సేకరించడం జరిగిందని వారసుల వివరాలలో భాగంగా జీవో ప్రకారం విద్యార్హతలు సర్టిఫికెట్లు, ఫ్యామిలీ మెంబర్స్ నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్, అఫిడవిట్, కుల ధ్రువీకరణ, నివాస ధృవీకరణ పత్రాలు ప్రభుత్వానికి సమర్పించి 11 నెలలు గడిచినా వీఆర్ఏ వారసులకు నియామక ఉత్తర్వులు జారీ చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు సంఘ నాయకులు చిర్రా నాగేశ్వరావు పెంటు సాహెబ్ యాకోబు మీరా ఇబ్రహీం జానీ మోహినుద్దీన్ మీరా రాము వీరయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూమి కబ్జా కోసమే బోడ ప్రసాద్ ఆత్మహత్య నాటకం

**బానోతు లీలాబాయి ఆరోపణ**

**ఖమ్మం టౌన్, జూలై 9 ప్రజా జ్యోతి:** తన కూతురు లావణ్య కు చెందిన వ్యవసాయ భూమి కబ్జా చేసేందుకే బోడా ప్రసాద్ అనే వ్యక్తి ఆత్మహత్యా యత్నంతో నాటకాలు ఆడుతున్నారని లావణ్య తల్లి బానోతు లీలా బాయి ఆరోపించారు. మంగళవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రఘునాథపాలెం మండలం రజ్జబ్ అలీ నగర్ గ్రామంలో లో తనకు 7 ఎకరాల భూమి ఉండగా దానిని పసుపు కుంకుమ కింద తన కూతురు లావణ్య కూ ఇవ్వగా ఆమె వ్యవసాయం చేసుకుంటూ గత సంవత్సరం బోడ ప్రసాద్ కు కౌలుకు ఇవ్వడం జరిగిందన్నారు. కాగా భూమిని కబ్జా చేసేందుకు సోమవారం నాడు ప్రసాద్ పురుగు మందు సేవించి ఆత్మహత్య యత్నానికి దిగాడని ఆరోపించారు. తమను భయభ్రాంతులను గురి చేసి, తమ భూమిని తామే వదులుకునేలా ఆత్మహత్య నాటకానికి తెరలేపాడని విమర్శించారు.



గ్రామ సర్పంచ్ శరత్, ప్రసాద్ కు తమ్ముడు కాగా మరో 9 మంది నిందితులంతా బంధువులేనన్నారు. వారి అండదండలతో రెచ్చిపోయిన ప్రసాద్ కు ఈ సంవత్సరం కౌలుకు భూమి ఇవ్వకపోవడంతో మరింత పగ పెంచుకొని తమ మీద తీవ్రమైన ఒత్తిడి తీసుకునే క్రమంలో ఈ ఆత్మహత్య నాటకం చేశాడు అని ఆరోపించారు. ప్రసాదుతో పాటు అతడి కుటుంబ సభ్యులు మొత్తం తొమ్మిది మంది తమ భూమిలో ప్రవేశించి ఫెన్సింగ్ రాళ్ళను పీకేశారని ఈ విషయంపై రఘునాథపాలెం పిఎస్ లో కేసు పెట్టగా ఎఫ్ఐఆర్ అయిందని ఆ తర్వాత ఒకరోజు రాత్రి దొంగతనంగా తమ భూమిని ట్రాక్టర్ల ద్వారా చదును చేసి, విత్తనాలు నాటిన విషయంపై కూడా మరో ఎఫ్ఐఆర్ కూడా వారిపై నమోదయింది అన్నారు. ప్రసాద్ దగ్గర ఎలాంటి భూమికి సంబంధించిన ఆధారాలు లేవని లావణ్య దగ్గర పట్టాదారు పాస్ పుస్తకం ఉందని వెల్లడించారు. కాబట్టి అధికారులు ప్రసాద్ వేధింపుల పట్ల, బెదిరింపుల పట్ల , తమకు చేస్తున్న వత్తిడి వల్ల ప్రాణహాని ఉందని అధికారులు తమను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బానోతు కొటేశ్ నాయక్ పాల్గొన్నారు.

# పురోహితుల మీద అవహేళనగా మాట్లాడిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి

**ఖమ్మం పట్టణ పురోహిత సంఘం డిమాండ్**

**ఖమ్మం టౌన్, జూలై 9 ప్రజా జ్యోతి:** స్మార్త, వైదిక పురోహితుల మీద అవహేళనగా మాట్లాడిన వ్యక్తి దాసు పైలా పై చర్యలు తీసుకోవాలని ఖమ్మం పట్టణ పురోహిత సంఘం అధ్యక్షులు మారుతి వీరభద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఖమ్మం వన్ టౌన్ ఎస్ఐ సాయి కుమార్ కి వినతి పత్రము అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాసు పైలా అనే మూరు?డు , పురోహితుల మీద సభ్యత , సంస్కారం లేకుండా మాట్లాడడం హేయమైన చర్య అని , నీవు సంస్కారహీనుడువని, నీలాంటివారు వైష్ణవ జాతికే తలంపుగా తయారయ్యారని, ఇకనైనా నీ అహంకారపూరిత మాటలు , విరమించుకొని యావత్ బ్రాహ్మణ పురోహితులకు క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో దాసు పైలా మీద , న్యాయ పోరాటానికి కూడా వెనకాడబోమని హెచ్చరించారు. పురానికి హితువు చేసే పురోహితుల మీద సాత్వికుల మీద, విమర్శలు చేయడం, తన పతనానికి తానే కారణమవుతాడని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పురోహిత సంఘ కన్వీనర్ మారుతి శేష ఫణి కుమార్ శర్మ , కార్యవర్గ సభ్యులు ఇంగువ అజయ్ కుమార్ శర్మ , సహాయ కార్యదర్శి జిలుగుల సతీష్ శర్మ , వైష్ణవ సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొదమసింహం రవి కిరాణాచార్యులు , వైష్ణవ సేవా సంఘం నాయకులు రాయపురం రామకృష్ణ , పురోహిత సంఘ సభ్యులు గూడా యోగి శర్మ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

**సి పి ఎం నేత వై విక్రమ్**



**ఖమ్మం టౌన్, జూలై 9 ప్రజా జ్యోతి:** నగరంలోని బైపాస్ రోడ్డుకు నూతన బస్టాండ్ రావడంతో బైపాస్ రహదారిపై కనీస మున్సిపల్ ప్రమాణాలు పాటించకుండా, భవిష్యత్తులో ట్రాఫిక్ కు కూడా తీవ్ర ఆటంకాలు కలిగే విధంగా కడుతున్న నిర్మాణాలపై కార్పొరేషన్ అధికారులు విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలి అని సి పి ఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్‌కు ఈమేరకు వినితిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన బస్టాండ్ రాకతో బైపాస్ రోడ్డు కు ఇరువైపులా బహుళ అంతస్థుల నిర్మాణాలు వేగంగా కడుతున్నారు అని, కానీ ఎక్కడా కనీస మున్సిపల్ ప్రమాణాలు పాటించకుండా డైరెక్టర్ గా బైపాస్ రోడ్డు మీదకు వచ్చి నిర్మాణాలు కడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ నిభందనలు ప్రకారం నిర్మాణాలు చేయకుండా కనీసం సెట్ బ్యాక్ లేకుండా, భద్రతా పరంగా చర్యలు తీసుకోకుండా భవనాలు కడుతున్నారు అని విమర్శించారు. కొద్దిమంది కార్పొరేషన్ అధికారులు చూసీ చూడనట్లు వదిలేసి వెళ్లిపోతున్నారు అని ఆరోపించారు. ఇలాగే నిర్మాణాలు కొనసాగిస్తే భవిష్యత్తులో ట్రాఫిక్ పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారు అని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే అన్ని బిల్డింగ్ లను కార్పొరేషన్ అధికారులు చెక్ చేసి నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. నిభందనలు ప్రకారం లేని బిల్డింగ్ లను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ నాయకులు జె వెంకన్న బాబు, భద్రం, నాగేశ్వరరావు, కృష్ణ, గుమ్మడి బిక్షం, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ లో మరుగుదొడ్డి లేక మనోవేదనలో మహాలక్ష్మి లు





**బోనకల్, జూలై 09, ప్రజా జ్యోతి:** కలకోట బస్ స్టేషన్ ప్రాంగణంలో పబ్లిక్ టాయిలెట్స్ వాడుకలో లేకపోవటం వలన మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చాలామంది మధ్యవయస్కులు షుగర్ వ్యాధి ఉన్నవారు మనో వేదన చెందుతున్నారు, కొన్నేళ్లక్రితం విషయాన్ని గ్రహించిన గ్రామపెద్ద సాల్మన్ అభ్యర్ధన మేరకు అప్పటి మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ నూనె వెంకటేశ్వర్లు సొంత ఖర్చులతో ఏర్పాటు చేయించిన మరుగుదొడ్డి నేడు నిరూపయోగముగా మారడంతో మహిళల ఆత్మగౌరవానికి భంగం కలుగుతుంది,గతంలో పంచాయతీల పరిపాలనలో మరుగుదొడ్డిని శుభ్రపరిచినప్పటికీ ఆకతాయిల మితిమీరిన చాష్టలతో మరుగుదొడ్లు మహిళలు వాడలేని విధంగా నిరుపయోగంగా మారాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన నేపథ్యంలో మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగింది, దీంతో కలకోట బస్ స్టేషన్ ఐదు గ్రామాలకు కూడలి కావడంతో మహిళా ప్రయాణికుల తాకిడి బాగా పెరిగిందని చెప్పాలి. ఈ నేపథ్యంలో బస్ స్టేషన్ ప్రాంగణంలో నిర్మించిన మరుగుదొడ్డి నిరుపయోగంగా మారడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రయాణీకుల సౌకర్యార్థమై మరుగుదొడ్డిపై దృష్టి సారించి నిరుపయోగముగా ఉన్న మరుగుదొడ్డి కి నీటి సంపును చుట్టూ కంచెను ఏర్పాటు చేయించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## రెవెన్యూ మంత్రి పొంగులేటిని కలిసిన భాగం నాగేశ్వరరావు



**బోనకల్,జూలై 09, ప్రజాజ్యోతి:** మండల పరిధిలోని గోవిందాపురం (ఏ)గ్రామానికీ చెందిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం నాగేశ్వరరావు మంగళవారం రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామంలో రేషన్ కార్డులు లేక ప్రజలు ఇబ్బందిపడుతున్నారని తెలిపారు,అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు.అలాగే పెండింగ్లో ఉన్న పట్టాదార్ పాస్ పుస్తకాలు వెంటనే రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## రాష్ట్ర మంత్రి సీతక్క కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రామసహాయం మాధవి రెడ్డి



**కూసుమంచి జూలై09 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క జన్మదిన సందర్భంగా ములుగు జిల్లా క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు రామ సహాయం మాధవి రెడ్డి వారిని మర్యాద పూర్వకం గా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# రోడ్డు ప్రమాదంలో రావినూతల మాజీ ఉప సర్పంచ్ మృతి





**బోనకల్,జూలై 09, ప్రజాజ్యోతి:** మండల పరిధిలోని రావినూతల గ్రామంలో సోమవారం లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం రావినూతల గ్రామ మాజీ ఉపసర్పంచ్ బోయినపల్లి కొండలు(45) ఉదయం7గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై తమ పొలం వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా వైరా జగ్గయ్యపేట ప్రధాన రహదారిపై ఎదురుగా వస్తున్న కాంక్రీట్ కలిపే ఐజాక్ వాహనం మరొక వాహనాన్ని తప్పించబోయి ద్విచక్ర వాహనంపై వస్తున్న బోయినపల్లి కొండలను ఢీకొట్టడంతో,ఐజాక్ వాహనం కిందపడి మృతి చెందడం జరిగినది. బోనకల్ ఎస్ఐ కడగండ్ల మధుబాబు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మండలంలోని పలువురు రాజకీయ నాయకులు బోయినపల్లి కొండా మృతిపట్ల సంతాపం తెలియజేశారు. మృతుడు కొండలకి భార్య, కుమార్తె ఉన్నారు. పోస్టుమార్టం అనంతరం మాజీ ఉప సర్పంచ్ కొండలు మృతదేహాన్ని అంతిమ యాత్ర నిర్వహించారు.

# కవిత్వంలో రాణిస్తున్న మోడల్ పాఠశాల విద్యార్థి వేణు

**కారేపల్లి మోడల్ స్కూల్ విద్యార్థి వేణుకి అభినందనల వెల్లువ**

**కారేపల్లి జులై9 ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల మోడల్ స్కూల్ లో చదివిన పూర్వ విద్యార్థి బి.వేణు కవిత్వంలో రాణిస్తున్నాడు. వేణు రాసిన కవిత్వం మూడు భాషల్లో ముద్రించిన ఫెస్టివల్ అనే కవిత సంకలనంలో ముద్రించబడింది. దీంతో ఆ విద్యార్థి మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు మొహమ్మద్ అక్తర్ ఉజుమాన్ తోపాటుగా ఉపాధ్యాయుల బృందం ఆ విద్యార్థిని అభినందించారు.పూర్వ విద్యార్థి వేణు బ య్యారం మండలం కాచనపల్లి గ్రామంలో జన్మించాడు. పండుగ సందడి అనే శీర్షికతో తాను రాసిన కవిత సంకలనంలో ముద్రించ బడటంతో అతను ఆ పుస్తకాన్ని,తాను చదువుకున్న మోడల్ స్కూల్‌కు తీసుకువచ్చి ప్రధానోపాధ్యాయులకు చూపించి ఆవిష్కరించ వలసిందిగా కోరాడు.దాంతో ప్రధానోపాధ్యాయులు మిగతా ఉపాధ్యాయ బృందంతో కలిసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థిని ఆయన అభినందించడంతోపాటు. ఇతర విద్యార్థులు కూడా వేణును ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అదేవిధంగా వేణుకు కవితలు రాయడంలో ప్రోత్సహించిన ఆంగ్ల ఉపాధ్యాయుడు షేక్ యాకూబ్ పాషా తోపాటు ఇతర ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.





## పెద్దమండవ గ్రామాన్ని సందర్శించిన తాసిల్దార్

**ముదిగొండ జూలై 09(ప్రజా జ్యోతి):** మండలపరిధిలో పెద్దమండవ గ్రామాన్ని మంగళవారం ఇంచార్జ్ తాసిల్దార్ తిరుమల కరుణాకర్ రెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా రైతులతో సమావేశం నిర్వహించారు. మున్నేరు పరివాహక ప్రాంతంలో ఆంధ్ర సరిహద్దులో మున్నేరుపై ఆనకట్ట నిర్మించడంతో గ్రామ రైతులు పంట పొలాలు కోతకు గురై, నష్టపోయిన రైతుల వివరాలను రైతులతో మాట్లాడి ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ బందెల ఉషారాణి, సర్వేయర్ పెసర ఉమా మహేష్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయాలి

**తిరుమలాయపాలెం, జూలై 9, ప్రజా జ్యోతి :** అర్హులైన ఈదలందరికీ తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయాలని ధరణిలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ పట్టా పుస్తకాలు ఇవ్వాలని కోరుతూ మంగళవారం తాసిల్దార్ పివి రామకృష్ణ కి సిపిఎం మండల కమిటీ వినతి పత్రం అందజేశారు తిరుమలాయపాలెం మండలంలో అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డు మంజూరు చేయాలని పట్టా పుస్తకాల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ పట్టా పుస్తకాలు ఇవ్వాలని సాదా బైనామాలు దరఖాస్తు చేసుకున్న వారందరికీ పట్టా బుక్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు అనంతరం సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డుల కోసం ప్రజలందరూ ఎదురుచూస్తున్న వాటికి పరిష్కారం దొరకట్లేదని ప్రభుత్వం నిర్వహించే ప్రభుత్వ పథకాలలో తెల్ల రేషన్ కార్డు తప్పనిసరికావటం వల్ల అవి లేని వారు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని వాటిని మంజూరు చేసి ప్రజలను ఆదుకోవాలని సాదా బైనామాలు దరఖాస్తు చేసుకున్న వారందరికీ పట్టాలు ఇవ్వాలని ఆక్రమణ గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని తిరుమలాయపాలెం మండలం లో ఇండ్ల స్థలాలు 125 గజాలు ప్లాట్స్ చొప్పున ఇవ్వాలని పక్కా ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భం ఎమ్మార్వో మాట్లాడుతూ సమస్య పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకుడు తుళ్లూరు నాగేశ్వరావు, కన్నెగంటి నారాయణ, లాలయ్య, వెంకట నరసయ్య, యశోద, కే నాగేశ్వరరావు, వెంకన్న, జి వీరన్న, పుసులూరి వీరభద్రం, మందడి ఆనందరావు, దాసరి మహేందర్, దాసరి భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



# మాలలు సామాజికంగా ఆర్థికంగా ఎదగాలి


- అశ్వరావుపేట ఎస్సై శ్రీను ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరిపించాలి
- ప్రముఖ సామాజిక విశ్లేషకులు, బుద్ధవనం ప్రాజెక్ట్ మాజీ డైరెక్టర్ మల్లేపల్లి లక్ష్మయ్య
- ఘనంగా యూనిటీ ఆఫ్ మాల తృతీయ వార్షికోత్సవం



**ఖమ్మం టౌన్, జూలై 9 ప్రజా జ్యోతి:** మాల కులస్తులు సామాజికంగా ఆర్థికంగా ఎదిగిన నాడే నిజమైన అభివృద్ధి సాధించినట్లు అని ప్రముఖ సామాజిక విశ్లేషకులు, బుద్ధవనం ప్రాజెక్ట్ మాజీ డైరెక్టర్ మల్లేపల్లి లక్ష్మయ్య పేర్కొన్నారు. యూనిటీ ఆఫ్ మాల ఖమ్మం జిల్లా సమితి తృతీయ వార్షికోత్సవ సభ ఖమ్మం బైపాస్ రోడ్డు లోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించారు. తొలుత సంఘం జెండాని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎం ఎఫ్ గోపీనాథ్ ఆవిష్కరించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి అతిథులు, సభ్యులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు . అనంతరం జిల్లా అధ్యక్షుడు కందుల ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సభలో కార్పొరేటర్ బిజీ క్లైమెంట్ ప్రారంభ ఉపన్యాసం చేశారు . ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ.. మాల కులస్తులు ఏ వర్గానికి తల వంచి బతకాల్సిన అవసరం లేదన్నారు. చరిత్రను మననం చేసుకొని అభివృద్ధి దిశగా ముందుకు సాగాలన్నారు. గౌతమ బుద్ధుడు చెప్పిన బుద్ధం, ధర్మం, సంఘం మూడు మాటల స్ఫూర్తితో అంబేద్కర్ చదువు, కదిలించు, నిర్వహించు అని చెప్పారని తెలిపారు. చదువంటే విద్య మాత్రమే కాదని చైతన్యం కావాలని, కదలిక చేయడం అంటే ఏం చేయాలో ఆలోచించి నిర్ణయం తీసుకోవడం అని అన్నారు. అందరం కలిసి పోరాడితేనే సమాన హక్కులు, సమానత్వం సాధ్యమ వుతుందని అంబేద్కర్ చెప్పారని తెలిపారు. అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శీను మాల అయినప్పటికీ అతని ఆత్మహత్యపై మాల కుల సంఘాలు, కులస్తులు స్పందించకపోవడం అత్యంత బాధాకరమన్నారు. ఎస్సై ఆత్మహత్యకు కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అవసరమైతే ప్రజాప్రతినిధుల ఇళ్ల ఎదుట ధర్నా చేసి ఎస్సై కుటుంబానికి న్యాయం చేసే వరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చార. నిత్యం దళితులపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలపై తిరగబడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దళితుల్లో 12 లక్షల మంది యువత నిరుద్యోగంలో కొట్టుమిట్టాడుతున్నారని, 80 శాతం మంది పేదలు రెండు పూటలా మాత్రమే తింటున్నారని వారి బాగు కోసం ఏం చేయాలో ఆలోచించి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితుల కోసం ప్రభుత్వాలు ప్రత్యేకంగా ఏమీ చేయాల్సిన అవసరం లేదని, రాజ్యాంగాన్ని సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ దళితులకు రాజ్యాంగంలోనే కాకుండా బ్రిటిష్ పాలనలో సైతం హక్కులు రిజర్వేషన్లు కల్పించేలా కృషి చేశారని తెలిపారు. దళితులకు రాజ్యాంగ ఫలాలు అందిన నాడే అసలైన అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గత మూడేళ్లుగా యూనిటీ ఆఫ్ మాల అనేక సేవా కార్యక్రమాలు చేపడుతుందని, భవిష్యత్తులోనూ వీటిని కొనసాగించాలని ఆకాంక్షించారు. మాల కులస్తుల్లో ఎందరో మంచి వైద్యులు ఉన్నారని వాళ్ళ సహకారంతో గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పేదలైన మాలలకు రక్తహీనత, ఇతర వ్యాధుల పై అవగాహన కల్పించి చికిత్స అందించాలని సూచించారు. డిగ్రీ, ఇంజనీరింగ్ దళిత యువతకు సెంటర్ ఆఫ్ దళిత్ ఎక్సెన్స్ ద్వారా ఉచిత శిక్షణ అందజేసి ఉద్యోగాలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మాలల హక్కులు బలికాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఖమ్మం జిల్లా అని చైతన్యవంతమైన "మాల జిల్లా"గా మార్చాలని పిలుపునిచ్చారు. అనంతరం అతిధులకు యూనిటీ ఆఫ్ మాల సభ్యులు శాలువాలు కప్పి జ్ఞాపకాలు అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విశిష్ట అతిథులు సామాజిక విశ్లేషకులు బొనిగేల రామారావు, ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ కే జగదీష్, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ స్వర్ణకుమారి, డాక్టర్ బాబు రత్నాకర్ కార్పొరేటర్ బిజీ క్లైమెంట్, యూనిటీ ఆఫ్ మాల అధ్యక్షుడు కందుల ఉపేందర్, ప్రధాన కార్యదర్శి అవుట మధు, వర్కింగ్ ప్రెసిడెంట్ జాగటి మధు, స్టీరింగ్ కమిటీ సభ్యులు సుఖ భోగి కోటేశ్వరరావు, గులగట్టు ఎల్లయ్య, చిలక బత్తిని కనకయ్య, మేడికొండ శౌరి, మోటాపోతుల బాబురావు, ప్రత్యేక అతిధులు మేము రత్నాకర్, కొప్పుల అశోక్, మద్దెల రవి, పిల్లి విజయపాల్, మేకల కృష్ణ, సభ్యులు పాల్గొన్నారు.

# నాయకన్ గూడెం గ్రామంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ జన్మదిన వేడుకలు

**ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ ఉపాధ్యక్షులు. వంగూరి ఆనందరావు మాదిగ**




**కూసుమంచి జులై 9 ప్రజా జ్యోతి:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ అవర్భవించి జులై 7 నాటికి 30 సంవత్సరాలు నిండిన సందర్భాన్ని పురస్కరించుకొని నాయకన్ గూడెం బస్టాండ్ సెంటర్లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ 30 సంవత్సరాల జన్మదిన వేడుకలను ఎమ్మార్పీ ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ ఉపాధ్యక్షులు పాలేరు డివిజన్ ఇంచార్జి వంగూరు ఆనందరావు మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగిడి కత్తుల యాదయ్య మాదిగ లు పాల్గొని ఈ సందర్భంగా ఆనందరావు మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ లక్ష్యమైన ఏబిసిడి వర్గీకరణ సాధన కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంఎస్పీ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అలుపు పెరుగుని పోరాటాలు నిర్వహించడం జరిగిందని ఉద్యమ లక్ష్యసాధనైనా ఏబిసిడిల వర్గీకరణను ఉద్యమ తొలి దశలోనే సాధించటం జరిగిందని సాధించిన లక్ష్యాన్ని సవాల్ చేస్తూ మాల సోదరులైన కొంతమంది స్వార్ధపరులు సుప్రీంకోర్టును ఆశ్రయించడం వల్ల మరల ఆది మొదటి దశకి వచ్చిన సందర్భంలో జీవో సాధన కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిన సందర్భంగా ఎంఆర్పీఎస్ లక్ష్యసాధనైనా ఏబిసిడి వర్గీకరణ అంశం బిజెపి ప్రభుత్వ హయాంలో ఒక కొలిక్కిరాటం జరిగిందని ఈ అంశాన్ని అదే సుప్రీంకోర్టులో ఫిబ్రవరి 6 7 8 తారీకుల్లో సమస్య పరిష్కారం దిశగా కోర్టులో వాదాపు వాదనలు జరిగిన సంగతి సమాజానికి విదితమే నని ఈ సందర్భంగా గుర్తు చేసినారు .ఎమ్మార్పీఎస్ ఆవర్భవించి నేటికి 30 సంవత్సరాలు నిండిన సందర్భంలో నాయకన్ గూడెం గ్రామంలో బస్టాండ్ సెంటర్లో మందకృష్ణ మాది జన్మ దినాన్ని సందర్భంగా కేక్ కట్



చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యమ లక్ష్యసాధనలో ప్రయాణిస్తూనే అనేక సమస్యలు ఉద్యమ లక్ష సాధకుడైన మందకృష్ణ మాదిగ దృష్టికి సమాజం నుండి వచ్చినప్పుడు వాటిని దాటవేయకుండా వచ్చిన సమస్యల పరిష్కార సాధన కోసం అనేక పోరాటాలు నిర్వహించి ఆ సమస్యల సాధన దిశగా ఉద్యమాలు నిర్వహించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై అలుపెరగని పోరాటాలు చేసి ఆ లక్ష్యాలను సాధించి సమాజానికి అందించడం జరిగిందాని , అందులో భాగంగా వృద్ధుల వితంతువుల పెన్షన్ సాధన వికలాంగుల పెన్షన్ సాధన గుండె జబ్బుల ఉచిత వైద్యం కోసం ఆరోగ్యశ్రీ కార్డుల సాధన ఎస్సీ ఎస్టీ చట్టం పరిరక్షణ సాధన ఎస్సీ ఎస్టీల ఉద్యోగులకు ప్రమోషన్లు రిజర్వేషన్ సౌకర్యం సాధన మహిళల పట్ల జరుగుతున్న హత్యలు అత్యాచారాల పట్ల ఉద్యమాలు నిర్వహించి మహిళలకు న్యాయం జరిగే విధంగా సమాజంలో ఏ వర్గం వారు మహిళలపై దాడులకు దౌర్జన్యాలకు హత్యలు అత్యాచారాలకు పాల్పడిన కుల మత భేదం లేకుండా చట్టం పరిధిలో వారికి శిక్షలు పడే విధంగా తెలంగాణ రాష్ట్రం మొత్తం అన్ని జిల్లాల పరిధిలో చట్టాలను సాధించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ జిల్లా నాయకులు దోసపాటి వీరు మాదిగ ,పొట్ట పెంజర కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు శ్రీకాంత్ మాదిగ, ఉపసర్పంచి తిప్పర్తి సైదులు మాదిగ, కిన్నెర సైదులు మాదిగ, దోసపాటి సతీష్ మాదిగ, కిన్నెర నవీన్, పడిశాల సైదులు, కిన్నెర వినయ్, కిన్నెర ప్రవీణ్ ,దోసపాటి సైదులు, దోసపాటి ఏడుకొండలు, చందు, నందిపాటి మహేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై ప్రత్యేక దృష్టి సారించాలి

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నత స్థాయి అధికారులతో సమీక్ష**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**




**ఖమ్మం, జూలై 9:** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ లు డి. మధుసూదన్ నాయక్, సన్యాసయ్య లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. వన మహోత్సవం, ప్రజాపాలన సహాయ కేంద్రాల నిర్వహణ, మహిళా శక్తి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, వానా కాలం పంటల సాగు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ పాఠశాలల్లో ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ, పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం, ఉద్యోగుల సాధారణ బదిలీలు వంటి పలు అంశాలను సీఎస్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమం క్రింద నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటే ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలలో పల్లె ప్రకృతి వనాలు, అర్బన్ పార్క్ లలో మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలని, గతంలో నాటిన మొక్కలలో చనిపోయిన మొక్కలను రిప్లేస్ చేయాలని అన్నారు. ఇంటింటికి పంపిణీ చేసే మొక్కల పెంపకం, వాటి సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, క్యాంటీన్లు, మీ సేవా కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయు నూతన మీ సేవా కేంద్రాలలో వీలైనంత మేర మహిళా సంఘాల సభ్యులచే ఏర్పాటు చేయాలని, ఆసక్తి, అర్హత గల మహిళల గుర్తింపు, వారికి శిక్షణ, బ్యాంకు లింకేజ్ రుణం వంటి అంశాలను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని సిఎస్ అన్నారు. జిల్లాలో ప్రముఖమైన ప్రదేశాలలో మహిళా సంఘాలచే అమ్మ క్యాంటీన్ లను ఏర్పాటు చేయాలని, మహిళా శక్తి క్రింద ఇతర వినూత్న కార్యక్రమాలను అమలు చేసేందుకు సలహాలు, సూచనలు ఉంటే ప్రభుత్వానికి అందజేయాలని సిఎస్ తెలిపారు. స్వశక్తి మహిళా సంఘాలకు అందించే రుణ లక్ష్యాలను పూర్తి చేయాలని, ఆ రుణాలతో మహిళలు స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునే విధంగా అవసరమైన కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి చివరి దశ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సీఎస్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి రెండవ జత ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలను పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. వానాకాలం ప్రారంభమై వర్షాలు పడుతున్న నేపథ్యంలో పంటల సాగు పెరుగుతుందని, రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు. విత్తనాల లభ్యత అంశాన్ని కలెక్టర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని అన్నారు. రైతు భరోసా వర్క్ షాప్ లను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్రాప్ బుకింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా కేసుల వ్యాప్తి అరికట్టాలని, స్థానిక సంస్థల అధికారులు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామాలు, పట్టణాలలో రెగ్యులర్ గా ఫాగింగ్ నిర్వహించాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని అన్నారు.

# వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి.

**తాసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన మాస్ లైన్ శ్రేణులు**

**తిమ్మిడి హనుమంతరావు ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి.**




**తిరుమలాయపాలెం, జూలై 9, ప్రజా జ్యోతి :** మన రాష్ట్రంలో దిన వేతనం 300 రూపాయల లోపు గానే ఉందని గుత్త కూలి సందర్భాల్లో కొంత అదనపు శ్రమ చేయడం వలన అదనంగా వస్తుందని. సీజన్ అయిపోయిన తర్వాత తక్కువ కూలికి పనిచేయాల్సి వస్తుందని కనీస వేతనం అమలు కోసం ప్రభుత్వ యంత్రాంగం లేదని అందువలన వ్యవసాయ కార్మిక హక్కుల కోసం ప్రత్యేక యంత్రాంగం ఉండాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఏఐపీకేఎంఎస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని ఏఐపీకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తిరుమలాయపాలెం లో ప్రదర్శన నిర్వహించి అనంతరం ధర్నా కార్యక్రమం లో తాసిల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తిమ్మిడి హనుమంతరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ మూడోసారి కూడా ప్రజలకు అనేక హామీలు ఇచ్చి మళ్ళీ అధికారం చేపట్టారని కుల, మత ఉన్మాదంతో ప్రజలను ఒకరిపై ఒకరిని ఉసిగొల్పటం కాకుండా కోట్లాదిగా ఉన్న వ్యవసాయ కూలీల అభివృద్ధికి తోడ్పడలేదని. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయల జీవనోభివృద్ధి ఇవ్వాలని. వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని. కనీస వేతనం 600 రూపాయలు పెంచాలని. 50 సంవత్సరాలు దాటిన వ్యవసాయ కార్మికులకు ఐడి కార్డులు ఇచ్చి పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని. ఇండ్ల స్థలాలు కేటాయించి పది లక్షల రూపాయలు ఇవ్వాలని. వ్యవసాయ కార్మికుల కుటుంబాలకు నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందించాలని. వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చెల్లించాలని. ప్రమాద జీవిత బీమా వర్తింపచేయాలని ఆయన అన్నారు. పై సమస్యలన్నిటిపై సమగ్రంగా విచారణ చేపట్టి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని తిరుమలాయపాలెం తాసిల్దార్ రామకృష్ణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకుడు కమ్మ కోమటి నాగేశ్వరరావు, సీనియర్ నాయకుడు దమ్మాయిగూడెం మాజీ సర్పంచి కూసు అప్పారావు, ఏఐపీకేఎంఎస్ పాలేరు డివిజన్ అధ్యక్షుడు సోమనపల్లి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు పోలే పొంగు ఉప్పలయ్య, గోకినపల్లి సరోజిని, ఎడ్లపల్లి నవీన్, కొత్తపల్లి వెంకటరెడ్డి, పసలాది వెంకన్న, గొడుగు విజయ్, పుసులూరి పుల్లయ్య, సుంచు వెంకన్న, బానోతు శంకర్, అంగిరేకుల పిచ్చయ్య, బోరా ఎలమంచి, మండల వెంకటేశ్వర్లు, మీగడ సత్యం. ఉన్నాం నరేష్. పరిక పల్లి మధు. గోకినపల్లి బోసు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా గోరిళ్ళలపాడు గ్రామంలో శీతల పండుగ వేడుకలు

**పాలేరు నియోజకవర్గ అసెంబ్లీ లైవ్ కార్యదర్శి**

**బానోత్ సుధీర్ కుమార్**



**కూసుమంచి జూలై09 ప్రజా జ్యోతి :** కూసుమంచి మండలం గోరిలపాడు తండా గ్రామంలో ఘనంగా శీతల పండుగ జరుపు కున్నారు. శీతల భవాని (దాటుడు) పండుగను బంజా రాలు మంగళవారం నాడు కూసుమంచి మండలంలోని గోరిల పాడుతండ గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా లంబాడి ఐక్యవేదిక లైవ్ పాలేరు నియోజకవర్గ అసెంబ్లీ లైవ్ సెక్రటరీ బానోత్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ ఏడుగురు అమ్మవార్లను శీతల మాత ఆధ్వర్యంలో కొలువు తీర్చి పంట పైరు బాగుండాలి. గోసంపద బాగుండాలని. రాష్ట్ర వ్యాప్తంగా ఆషాఢ మాసంలోని శుక్లపక్షంలో మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా బంజారాలు జరుపుకునే పండుగ శీతల భవాని పండుగగా వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా బంజారాల ఆరాధ్య దైవాలు అయినా కంఖ్యాలి (కాళికామాత) యాడి, తోల్జా (తుల్జా భవాని)యాడి, మ్యారామ (జగదంబ మాత) యాడి, సితాల యాడి సీతమ్మ మాత), మంత్రాల్ (మంత్రాల్ మాత) యాడి, హింగ్లాజ్ యాడి, (హింగ్లాంజ్ మాత), ద్వాల్ అంగల్ యాడి ఇలా ఏడు అమ్మవార్లను కొలిచే పండుగ శీతల భవాని నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# మిరప పంట సాగులో ట్రైకోడెర్మా విరిడి తప్పనిసరిగా రైతులు వినియోగించాలి

**కూసుమంచి మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి**

**కూసుమంచి జూలై 09 ప్రజా జ్యోతి :** కూసుమంచి మండలంలోని కేశవాపురం గ్రామంలో ఇంటూరి సురేష్ అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో ట్రైకోడెర్మా విరిడి వాడకంపై క్షేత్ర ప్రదర్శన లో ముఖ్య అతిథిగా మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి మాట్లాడుతూ మిరప పంట వేసే రైతులందరూ ట్రైకోడెర్మా విరిడీని తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. ఎకరానికి 90 కేజీల పశువుల ఎరువులో రెండు కేజీలు ట్రైకోడెర్మా విరిడి, 5 కేజీల వేప పిండి కలిపి పది రోజులు మాగ పెట్టి ఆఖరి దుక్కిలో చల్లడం వలన మిరపలో వచ్చే వేరు కుళ్ళు వంటి తెగుళ్లను అరికట్టవచ్చని సూచించారు. అదేవిధంగా మిరప నారుమడిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. అనంతరం గట్టుసింగారు రైతు వేదిక పరిసరాలలో మన మహోత్సవం వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రవీందర్, వంశీ కృష్ణ రైతులు పాల్గొన్నారు.

